షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 6 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-



## కొత్త ఆవిష్కరణలతో

# జీవితాలు

- ఎన్నికలకు ముందు చెప్పినట్లు ఏఐకి తొలి ప్రాధాన్యత ఇస్తున్నాం: రేవంత్ రెడ్డి
- గ్లోబల్ ఏఐ సదస్సులో 'ఫ్యూచర్ సిటీ' లోగోను ఆవిష్కరించిన సీఎం
- సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చివేశాయన్న ముఖ్యమంత్రి
- విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరి ఏ నగరమూ సిద్ధంగా లేదన్న సీఎం
- ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాదులు వేశామన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్

ఎన్నికలకు ముందు డిక్లరేషన్‌లో చెప్పినట్లుగా ఏఐకి తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ ఏఐ' సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మించబోయే 'ఫ్యూచర్ సిటీ' లోగోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చివేశాయన్నారు. నేటి తరం అద్భుత ఆవిష్కరణే ఏఐ అని పేర్కొన్నారు. కొత్త కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పును తీసుకువస్తాయన్నారు. అవి ఆశలతో పాటు భయాన్ని కూడా తీసుకువస్తాయన్నారు. కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయని.. సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'గ్లోబల్ ఏఐ' సదస్సుకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐ రోడ్ మ్యాప్ ఆవిష్కరించారు. ఈ సదస్సుకు వివిధ ఐటీ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో ఏఐ అభివృద్ధికి - మిగతా3లో



## ప్రభుత్వ విద్యాసంస్థలకు

# ఇక ఉచిత విద్యుత్

- జీవో జారీ చేసిన సర్కారు
- రాష్ట్రంలో 27,862 విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా: భట్టివిక్రమార్క
- తమ ప్రభుత్వం గురువులకు ఎంతో ప్రాధాన్యతనిస్తుందన్న భట్టివిక్రమార్క
- మన విద్యా వ్యవస్థ ఇంకా మారాల్సి ఉందన్న ఉపముఖ్యమంత్రి
- అందుకే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్

తెలంగాణలోని మొత్తం 27, 862 ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితం గా విద్యుత్ సరఫరా చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్ర ౕమంలో ఆయన మాట్లాడుతూ... గురువులకు తమ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తెలంగాణలో పలు ప్రాంతాల్లో భారీ - మిగతా3లో



## ఉక్రెయిన్‌తో యుద్ధం.. భారత్‌తో టచ్‌లో ఉన్నాం

- ఉక్రెయిన్ అంశంలో భారత్‌తో నిరంతరం సంప్రదింపులు జరుగుతుంది
- యుద్ధ సమస్యను పరిష్కరించేందుకు భారత్ చాలా నిష్టతో పనిచేస్తున్నాం
- చర్చలతో సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన ఉక్రెయిన్‌కు ఉంటే, దానికి తాము సిద్దంగా ఉన్నాం
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

## కేసీఆర్ మౌనమే

# వ్యూహామా?

- కవిత జైలు నుంచి వచ్చిన తర్వాత ఆయన కార్యచరణ ఉంటుందని.. వెంటనే రైతుల కోసం టూర్ కి వెళ్తారని బీఆర్ఎస్ వర్గాలు లీక్ ఇచ్చాయి.
- కానీ అది లీక్ గానే మిగిలింది .ఆయన సైలెంట్ గానే ఉన్నారు.
- అయితే రైతు రుణమాఫీ ఇతర అంశాలపై కాంగ్రెస్ తీరును ఎండగట్టేందుకు కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లేందుకు రెడీ అయ్యారు
- రూట్ మ్యాప్ పై కసరత్తు కూడా చేశారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.



హైదరాబాద్

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ చాలా రోజుల తర్వాత ఇటీవల బయట కనిపించారు. బయట అంటే.. ఆయన ఫామ్ హౌస్‌లోనే జైలు నుంచి వచ్చిన కుమార్తెకు స్వాగతం చెబుతూ కనిపించారు. ఆ దృశ్యాలు బయటకు వచ్చాయి. అప్పటి వరకూ దాదాపుగా రెండు నెలలు ఆయన బయట కనిపించకపోయే సరికి ఆరోగ్యం బాగో లేదన్న పుకార్లు కూడా వచ్చాయి. కానీ కేసీఆర్ వేటినీ పట్టించుకోలేదు. బయటకు రాలేదు. కవిత జైలు నుంచి వచ్చిన తర్వాత ఆయన కార్యచరణ ఉంటుందని.. వెంటనే రైతుల కోసం టూర్ కి వెళ్తారని బీఆర్ఎస్ వర్గాలు లీక్ ఇచ్చాయి. కానీ అది లీక్ గానే మిగిలింది .ఆయన సైలెంట్ గానే ఉన్నారు. ఇంతటి వరదలు వస్తే ప్రతిపక్ష నేత కేసీఆర్ కనీసం బయటకు వచ్చి కూడా చూడలేదని.. అలాంటి ప్రతిపక్షానికి తాము ఎలా సమాధానం చెప్పాలని - మిగతా3లో




## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి నీటి ప్రవాహం

- భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- గంట గంటకు పెరుగుతున్న వరద ప్రవాహం
- దవళేశ్వరం బ్యారేజ్ నుంచి 8 లక్షల 37వేల క్యూసెక్కులు సముద్రంలోకి

హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల్లో కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరిలో వరద ఉద్ధృతి పెరుగుతోంది. మంగళవారం రాత్రి 41 అడుగుల నీటిమట్టం నమోదు కాగా..బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు 43 అడుగులకు చేరింది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరిక - మిగతా3లో



## పదేండ్లలో 32 రెట్లు పెరిగిన సౌరశక్తి సామర్థ్యం

- గత పదేండ్లలో దేశం గ్రీన్ ఎనర్జీలో ఎంతో పురోగతి సాధించింది
- ఈ వేగం, విస్తృతితో భారత్ 2030 నాటికి 500 గిగావాట్ల నాన్ ఫాసిల్ సామర్థ్యాన్ని సాధిస్తుంది
- ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సంస్కృతులు సూర్యుడిని వారి వారి పద్ధతుల్లో గౌరవిస్తాయి
- పునరుత్పాదన ఇంధనలో ప్యారిస్ ఆశయాలను సాధించిన తొలి జీ20 దేశం భారత్

# మరమ్మతులు, పునరుద్ధరణకు టెండర్లను పిలవండి



- రెగ్యులేటరీలు, షట్టర్లు పనిచేస్తున్నాయా లేదా అన్న పరిశీలన కనిపించలేదు
- తద్వారా విపత్తులు సంభవించినప్పుడు దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి
- పాక్షికంగా దెబ్బతిన్న చెరువులు, కాలువల మరమ్మతులకు కూడా టెండర్ల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలి
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్

భారీ వర్షాలకు తెగిపోయిన చెరువుకట్టలు, కెనాల్స్ పునరుద్ధరణకు వారం రోజుల్లో టెండర్లు పిలవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సంభవించిన వర్షపు ఉధృతికి జరిగిన నష్టంపై గురువారం నాడు నీటిపారుదల శాఖాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జలసౌధలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువులు, కాలువల పునరుద్ధరణతో పాటు పాక్షికంగా దెబ్బతిన్న చెరువులు, కాలువల మరమ్మతులకు కూడా టెండర్ల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలన్నారు. వెంటనే పాలనాపరమైన అనుమతులు తీసుకుని శుక్రవారం ఉదయానికి ఆన్‌లైన్‌లో టెండర్లు అప్‌డేట్ చెయ్యాలని మంత్రి అధికారులకు సూచించారు. ఇంతటి వర్షపు ఉధృతిలోనూ విధుల్లో నిమగ్నమయి పనిచేసిన నీటిపారుదల శాఖా సిబ్బందిని ఆయన అభినందించారు. అయితే అదే సమయంలో తాను స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు కొన్ని వాస్తవాలు వెలుగు చుశాయన్నారు. రెగ్యులేటరీలు, షట్టర్లు పనిచేస్తున్నాయా - మిగతా3లో

# కాంగ్రెస్ నాయకుల చిత్రపటానికి నేతన్నల పాలాభిషేకం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబర్ 05:** చేనేత కార్మికుల త్రిఫ్ట్ పథకం కింద తెలంగాణ ప్రభుత్వం తొంభై కోట్ల రూపాయలు విడుదల చేసినందుకు చేనేత పద్మశాలీలు రుణ పడి ఉంటామని గాంధేయ వాది చింతకింది రామానుజం ఆధ్వర్యంలో గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి జౌళీశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ 2022 సంవత్సరంలో ప్రారంభించిన త్రిఫ్ట్ పథకానికి తొంభై కోట్ల నిధులు మంజూరు చేసి చేనేత కుటుంబాలను ఆదుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి చేనేత కార్మికునికి ఐదు లక్షల నేతన్న బీమా కు శ్రీకారం చుట్టినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా తెలంగాణలో సెప్టెంబర్ 9న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని ప్రారంభిస్తుండడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందగట్ల నిర్మల నరేందర్ ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్ ఆలేరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ్రాజు వెంకటేశ్వర రాజు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ ఎమ్మెస్ విజయ్ కుమార్ ఎగ్గిడి శ్రీశైలం నీలం వెంకటస్వామి ముదిగొండ శ్రీకాంత్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు రాజు ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్ కార్యదర్శి చింతకింది వేణుగోపాల్ బోడ శ్రీశైలం అమృతం నరసింహులు రాపోలు ప్రకాష్ సంద ఉపేందర్ ద్వారపు శివశంకర్ రాపల్లి విక్రమ్ బిర్రు లక్ష్మీపతి పాము అనిత చింతకింది రేణుక భానుమతి ఎండి సలీం మన్నే సంతోష్ జెట్ట సిద్దులు మోతె వెంకటేష్ కొన్నే మల్లేష్ వట్టిపల్లి శ్రీనివాస్ నెమిల రాజయ్య కాసుల భాస్కర్ ఆలేటి అనిల్ జాన్ మార్క్ తదితరులు పాల్గొన్నారు.

# కలకత్తా ఘటనపై చోద్యం చూస్తున్న ప్రభుత్వాలు

...పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి ఆర్ సీత



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబర్ 05:** రోజులు గడుస్తున్నా కలకత్తాలో జరిగిన అత్యాచార ఘటనకు కారకులైన దోషులను శిక్షించకుండా ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి ఆర్ సీత మండిపడ్డారు. నిందితులను వెంటనే శిక్షించాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో ఇఫ్టూ పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ సీత మాట్లాడుతూ దేశ రాజధాని మొదలుకొని మారుమూల గ్రామం వరకు స్త్రీకి ఎక్కడా రక్షణ లేదనీ నాగరిక సమాజంలో ఉన్నప్పటికీ రోగులకు ప్రాణాలు పోస్తున్న డాక్టర్ పై ఇంత ఘాతుకానికి ఒడిగట్టడం ఆటవిక చర్య అని అన్నారు. 15 మంది అత్యాచారం చేసి చంపేస్తే ఎవరో ఒకరిని దోషిగా చూపి ఈ ఘటనలో ఉన్న అసలు నిందితులను తప్పించే ప్రయత్నం మమతా బెనర్జీ ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. మహిళా ముఖ్యమంత్రిగా ఉండి ఒక మహిళా డాక్టర్ పట్ల క్రూరంగా ప్రవర్తించి అత్యాచారం హత్య చేస్తే దోషులను రక్షించడానికి పూనుకోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా సాటి మహిళగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ని కూడా ఈ కేసులో ముద్దాయిగా చేర్చి దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా అన్ని హాస్పిటల్ లలో నైట్ డ్యూటీ చేసే మహిళా వైద్యులకు కట్టు దిట్టమైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్ ఎఎన్ఎం మంద జయమ్మ పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ శశిరేఖ జిల్లా సహాయ కార్యదర్శి తమ్మడి మాధవి జిల్లా నాయకురాలు తమ్మడి ఉమ కుర్రి లలిత ఆశా వర్కర్ బేతి లక్ష్మీ కడకంచి పద్మ దార సుగుణ కడకంచి సత్తెమ్మ విద్యాగిరి పద్మ నోముల ఐలమ్మ పద్మ సింధు భవాని సుస్మిత అనిత సుజాత రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు దుకాణాల్లో దృష్టి మరల్చి చోరీలకు పాల్పడుతున్న మహిళా దొంగల ముఠాను అరెస్టు చేసిన జగద్గిరిగుట్ట పోలీసులు






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 05 :** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాలానగర్ ఏసిపి హనుమంత్ రావు తెలిపిన వివరాల ప్రకారం ఎసిపి కళింగ రావు సిసిఎస్ బాలానగర్ ఎస్సై రాజు జగద్గిరిగుట్ట సిఐ క్రాంతి కుమార్ బృందంతో కలిసి నకిలీ బంగారం మార్చే ముఠాను జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుకున్నారు. ఖమ్మం జిల్లా గోకరాజు పల్లికి చెందిన బొజ్జగాని జ్ఞానమ్మ (60) బంధువులైన బొజ్జ గాని దీనమ్మ(62) బొజ్జ గాని నాగేంద్రమ్మ(70) వెంకట రమణమ్మ(50) బాలసాని అశోక్(27) బాలసాని వెంకట పతి లతో కలిసి ఓ ముఠాను ఏర్పాటు చేసుకుంది. ఖమ్మం జిల్లా గోకరాజు పల్లి నుండి కారులో హైదరాబాదు నగరానికి వచ్చి బంగారు దుకాణాల్లో వినియోగదారులు గా ప్రవేశించి దుకాణంలోని సిబ్బందిని దృష్టి మరల్చేవారు. వారిలో ఒకరు అసలు బంగారు ఆభరణాల స్థానంలో వారి వెంట తెచ్చుకున్న నకిలీ బంగారు ఆభరణాలు మార్చి వేసి అక్కడి నుండి ఉడాయించేవారు. ఈ విధంగా ఈ ముఠా జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో 3 దుకాణాలు జీడిమెట్ల పరిధిలో ఓ దుకాణంలో చైతన్యపురి పరిధిలోని ఓ దుకాణంలో చోరీ కి పాల్పడ్డారు. బంగారు దుకాణాల యాజమానుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముఠాలోని నలుగురు సభ్యులను అరెస్టు చేశారు. ముఠా నాయకురాలు బొజ్జగని జ్ఞానమ్మ కారు డ్రైవర్ బాలసాని వెంకట పతి పరారీలో ఉన్నారు. గతంలో ఈ ముఠాలోని దీనమ్మ పై 11 నాగేంద్రమ్మ పై 12 వెంకట రమణమ్మ పై 12 కేసులు వివిధ పోలీస్ స్టేషన్ లలో నమోదై ఉన్నాయని నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు ఏసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంత్ రావు (ఏసిపి బాలానగర్ డివిజన్) జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్ జీడిమెట్ల సిఐ ఎస్సైలు సిసిఎస్ టీం పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి ఫాక్స్ సాగర్ చెరువులో పడి వ్యక్తి గల్లంతు





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 05 :** పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాక్స్ సాగర్ చెరువులో చేపలు పట్టేందుకు నిన్న సాయంత్రం ముగ్గురు వ్యక్తులు వెళ్లారు. రోడా మేస్త్రి నగర్ కు చెందిన షబ్బీర్ చేపలు పడుతూ ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయాడు. దీంతో భయాందోళనకు గురైన మిగతా ఇద్దరు స్నేహితులు అక్కడి నుండి వెళ్ళిపోయి వాళ్ల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే వారు సమీపంలోని పేట్ బషీరాబాద్ పోలీసులకు సమాచారాన్ని అందించారు. అప్పటికే రాత్రి అవడంతో గాలింపు చర్యలకు వీలు కాకపోవడంతో ఫాక్స్ సాగర్ చెరువులో గురువారం ఉదయం నుండి బోటు సహాయంతో షబ్బీర్ కోసం గాలింపు చేపడుతున్నారు. షబ్బీర్ జీడిమెట్ల లో ఫ్యాబ్రికేటర్ గా పని చేస్తుంటాడని అతనికి నలుగురు ఆడపిల్లలు ఉన్నారని బంధువులు తెలిపారు. పేట్ బషీరాబాద్ పోలీసులు దృష్టి సారించి చెరువులో గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఉదయం నుండి ఇద్దరు కానిస్టేబుళ్ల సహాయంతో చర్యలు తీసుకున్నా ఇంతవరకు ఎలాంటి ఆచూకీ దొరకలేదని పోలీసులు దీనిపై మరింత దృష్టి సారించి త్వరగా మృతదేహాన్ని తమకు అందించాలని వారి కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## గల్ఫ్ గాయం చిన్ననాటి మిత్రుల ఆర్థిక సాయం



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 05 :** కోరుట్ల నియోజకవర్గ మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన సురేష్ ఇటీవల గల్ఫ్ దేశం నుండి ఇంటికి వచ్చి ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న సురేష్ భార్య దేవరాణి చిన్న నాటి మిత్రులందరు కలిసి ఇరవై ఏడు వేల రూపాయలను జమ చేసి గురువారం రోజున సురేష్ దేవరాణిల ఆరు సంవత్సరాల కూతురు దుర్గ కు అందజేసి వారి ఉదారత చాటుకున్నారు. ఆర్థిక చేయూత అందించిన వారిలో రంజిత్ నవీన్ రజిత మీనా రాజమణి అనిల్ విజయ్ అశోక్ లు ఉన్నారు .

## మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి సెప్టెంబరు 05:** మహాదేవ్ పూర్ మండల కేంద్రంలోని ఎంపిపి ఎస్ మహాదేవ పూర్ ఎస్సీ కాలనీ పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్ తిరుపతి మాట్లాడుతూ తెలుగు వాడుగా దక్షిణ భారతదేశం నుండి ప్రథమ రాష్ట్రపతిగా పేరొందిన సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని నేటి కాల పరిస్థితులలో ఉపాధ్యాయ వృత్తి పరిణితి చెందిన వృత్తిగా చూడాలని ఆధునిక కాలంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని అంతేకాకుండా విద్యార్థులను దేశ సంపద గా భావించి మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కూడా కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తయారవ్వాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పసుల శంకర్ నేత రాజ్ కుమార్ సునీత ప్రకాశ్ బాబు శరత్ మల్లేశం రషీదా సర్వత్ సుల్తానా అంజుమ్ సిద్ధిఖీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీజేఎసీ రాష్ట్ర నాయకులు డప్పు గోపి



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 05:** తెలంగాణ ఉద్యమ రథ సారథి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం జన్మదినం సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన విద్యార్థి జన సమితి రాష్ట్ర నాయకులు డప్పు గోపి విద్యార్థి యువజన సమితి ఆధ్వర్యంలో బర్కత్ పుర కోరంటి ఫీవర్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు సలీం పాషా విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాసం పల్లి అరుణ్ కుమార్ సుశీల్ దిలీప్ కుమార్ రాజు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శిష్యులచే సన్మానం అందుకున్న చింతకింది కృష్ణ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 05:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని దివిజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన తెలంగాణ భాషోద్యమ సమితి కన్వీనర్ జర్నలిస్టు చింతకింది కృష్ణను గురువారం శిష్యులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ పటేల్ వంశీ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎందరినో విద్యార్థులను తయారు చేసిన చింతకింది కృష్ణ ప్రస్తుతం కూడా విద్యా వ్యవస్థలోనే కొనసాగుతూ జర్నలిజంలో కూడా సేవలందించడం అభినందనీయమన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పాటలు వార్తలు వ్యాసాల రూపంలో ఎంతగానో ప్రజలను చైతన్య పరుస్తున్నారని పేర్కొన్నారు. సమస్యలను ప్రశ్నించే తత్వం గా పరిష్కారం కోసం నిత్యం అడుగులు వేస్తూ ముందుకెళ్తున్న కృష్ణ పోరాట పటిమకు నిదర్శనమని కొనియాడారు. విద్యార్థుల స్థాయి పెంచేలా కృషి చేసిన వారితో పాటు పలు రంగాలలో కృషి చేస్తున్న వారిని సన్మానించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా పటేల్ వంశీ రెడ్డి తో పాటు పడకంటి సందీప్ తదితరులు కలిసి మైండ్ ట్రీ చైర్మన్ విద్యా విషయ నిపుణులు గంగదారి శ్రావణ్ కుమార్ విశ్వభారతి విద్యాలయం నిర్వాహకులు కొప్పుల బాపు రెడ్డి రమాదేవి వెంకట రమణ కళాశాల ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుంతావత్ కమలాకర్ లావణ్య సునంద పరుశరాములు సింధూజ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ సాయి సెంట్రల్ హైస్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 05:** మెట్ పల్లి పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ శ్రీ విజయ సాయి సెంట్రల్ హైస్కూల్ లో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ జన్మ దినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రను పోషించి అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ పుల్ల ప్రదీప్ మాట్లాడుతూ విద్యార్థి అజ్ఞాన అంధకారాన్ని తొలగించి విజ్ఞానాన్ని నింపే వాడు ఉపాధ్యాయుడు అని అన్నారు.. పాఠశాల డైరెక్టర్స్ పుల్ల లక్ష్మీ పుల్ల శ్రీ రామ్ భూపాల్ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి గౌరవించారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలు అందించి పాదాలకు నమస్కరించారు.

## ఘనంగా ఎల్ఐసి జీవిత బీమా 68 వార్షికోత్సవం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 05:** మెట్ పల్లి పట్టణంలో ఎల్ఐసి జీవిత బీమా 68వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఎల్ఐసి కార్యాలయం నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎల్ఐసి మేనేజర్ కెవి రామ శర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎల్ఐసి చేసుకోవాలని ఇతర ఇన్సూరెన్స్ ల కన్నా ఎల్ఐసి ప్రభుత్వ సంస్థ దీనిని ప్రతి ఒక్కరు ఎల్ఐసి పాలసీ తీసుకొని లబ్ధి పొందాలని ప్రస్తుతం పింఛన్ వచ్చే నూతన పాలసీలు జీవితాంతం ఇన్సూరెన్స్ పాలసీలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే ఇన్సూరెన్స్ నూతన పథకాలు ఏర్పడ్డాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ కెవి రామ శర్మ, ఏబీఎన్ నరసయ్య డెవలప్ మెంట్ అధికారులు అజయ్ కుమార్ అనిల్ శ్రీకాంత్ విశాల్ ఏజెంట్లు రాజా గంగారం హకీం చెన్న శ్రీనివాస్ కుమార్ మర్రి భాస్కర్ రాజా గౌడ్ సుమన్ మరి పెల్లి శ్రీనివాస్ గంగాధర్ తుకారాం తదితర ఏజెంట్లు పాల్గొన్నారు.

## జ్ఞానోదయ డిగ్రీ పీజీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 05:** మెట్ పల్లి లోని జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గురువారం అండర్ 19 కబడ్డీ స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో ఇద్దరు బంగారు పతకాలు సాధించిన సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆశిష్ డోక్ లు విద్యార్థులను సన్మానించి అభినందించారు అనంతరం అధ్యాపకులను ఘనంగా సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ సంతోష్ వైస్ ప్రిన్సిపల్ రాజు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మొగిలిపేట ప్రాథమిక పాఠశాల లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు






**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 05 :** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండలం లోని మొగిలిపేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడం కొత్తగా ఉందని పాఠాలు చెప్పడానికి కొంచెం భయం వేసినప్పటికీ చాలా కొత్తగా ఉందని విద్యార్థులు చెప్పారు. భవిష్యత్తులో ఉపాధ్యాయులమై సమాజానికి సేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమిత్ర దేవి కృష్ణవేణి బబ్బురి రాజేందర్ స్రవంతి నందిని తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గుడిమిల్ల బలరాం



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 05:** కరీంనగర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గుడిమిల్ల బలరాం 1998 సంవత్సరంలో డిఎస్సీ ద్వారా ఎజ్జీటి గా ఎంపికై మొదటి నియామకం మహాదేవ్ పూర్ మండలంలోని రాపెల్లికోట ప్రాథమిక పాఠశాలలో నియామకమై అక్కడ నుండి వీణ వంక కమలాపూర్ మండలాల్లో పని చేసి ప్రస్తుతం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న గుడిమిల్ల బలరాం కు సెప్టెంబరు 5 ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైనందుకు కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి డిఇఓ సి.హెచ్.జనార్దన్ రావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రశంసా పత్రం మెమోంటో ఇస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ఖాజా గూడ లో స్ట్రాంగ్ ఫిట్ జిమ్ ను ప్రారంభించిన కొమిరి శెట్టి సాయిబాబా







**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి సెప్టెంబరు 05 :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజా గూడ లో నూతనంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ ఫిట్ జిమ్ ను ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఫిట్ నెస్ అనేది మనిషికి చాలా అవసరమని ఇలాంటి అత్యాధునిక ఆధునిక హంగులతో కూడిన జిమ్ ను ఖాజా గూడ లో ప్రారంభించడం చాలా మంచి పరిణామం అని సాయిబాబా అన్నారు. ఇలాంటివి మరెన్నో ఓపెన్ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. స్ట్రాంగ్ ఫిట్ జిమ్ నిర్వాహకులు కొమరిశెట్టి సాయిబాబా కు పూల మొక్క అందించి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు జిమ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులను సన్మానించిన కాంగ్రెసు ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్







**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి సెప్టెంబరు 05** మాదాపూర్ డివిజన్ పరిధిలోని మహీంద్రా అశ్విత వయోవృద్ధుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులను సన్మానించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుర్ బ్రహ్మ గురుర్ విష్ణు గురు దేవో మహేశ్వర,గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః దేవుడు,గురువు పక్క పక్కనే ఉంటే నేను మొదట గురువుకే నమస్కరిస్తా అని ఆయన భగవంతుడు అని మొదట తనకు చెప్పింది గురువే అని వివరించారు.సమాజంలో గురువుకు ఉన్న స్థానం అంత గొప్పది అని అన్నారు.మనలో అజ్ఞాన పొరలు తొలగించి జ్ఞాన దీప్తిని వెలిగించే వాడు గురువు అన్నమాట అలాంటి గురువును దైవం కంటే మిన్నగా ఆరాధించే సంస్కృతి మనది.దేశానికి రాష్ట్రానికి జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు.అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు అని శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే,గుండెలపై తన్ను తూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు,ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు.అందుకే పెద్దలు మాతృ దేవో భవ పితృదేవోభవ ఆచార్య దేవోభవ అన్నారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సయ్యద్ గౌస్ జీవి రెడ్డి రాజేష్ సత్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోనే ట్యాపింగ్ పై రెచ్చి పోయిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 05:** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలు ఎంపీల ఫోన్లు ట్యాప్ చేయడంతో పాటు జిల్లా పోలీస్ అధికారుల ఫోన్లు కూడా ప్రభుత్వం ట్యాప్ చేస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. గురువారం జమ్మికుంట లోని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు నివాసంలో ఏర్పాటుచేసిన

విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయకపోతే మాకు సంబంధించిన పర్సనల్ ఇన్ఫర్మేషన్ కూడా ప్రభుత్వానికి ఎలా చేరుతుందో చెప్పాలన్నారు.మేము ఎక్కడికి వెళ్లినా ఏం మాట్లాడినా ఎలా తెలుస్తుందని ఆయన ప్రశ్నించారు. నిన్న మాన కొండూరు ఎమ్మెల్యే హైదరాబాదులోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో ఒక ఛానల్ కు ఇంటర్వ్యూ ఇచ్చారని ఆ ఇంటర్వ్యూలో కరీంనగర్ సిపి నుంచి మానకొండూరు సిఐ కి వీడియో కాన్ఫరెన్స్ రావడం లేదని ఎలా చెప్పారని ఆయన ప్రశ్నించారు సిపి టెలి కాన్ఫరెన్స్ గోప్యంగా ఉంటుందని అయినప్పటికీ మాన కొండూరు ఎమ్మెల్యే కు ఆ విషయం తెలిసిందంటే కరీంనగర్ సిపి ఫోన్ కూడా ట్యాప్ చేశారని అర్థమవుతుందని అన్నారు కరీంనగర్ లో ఉన్న అధికారుల అందరి ఫోన్లు చేస్తున్నట్టు ఇంటర్వ్యూలో ఎమ్మెల్యే చెప్పకనే చెప్పారన్నారు. కరీంనగర్ సిపి ఫోనే ట్యాప్ చేసినవారు మా ఫోన్ ట్యాప్ చేయడం లేదంటే ఎలా నమ్మమంటారని ఆయన

ప్రశ్నించారు. మా ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారని అనుమానం ఉండేదని నిన్నటితో ఆ అనుమానం కూడా నిజమైందన్నారు. కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ కూడా కరీంనగర్ జిల్లా సిపి ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐ ఎంక్వయిరీ కి ఆదేశించాలని అన్నారు. బండి సంజయ్ కేంద్ర హోం మంత్రిగా దీనిపై పూర్తి విచారణ జరిపించడానికి తప్పక ముందుండాలని ఆయన కోరారు. అలాగే ప్రభుత్వం పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని రైతులంతా రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల రుణమాఫీ మొత్తం కావాలంటే 49 వేల కోట్లు అవసరం ఉంటుందని బ్యాంకర్లు చెప్పినప్పటికీ వాటిని కటింగ్ చేసి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పూర్తి రుణమాఫీ చేయాలంటే 40,000 కోట్లు సరిపోతాయని చెప్పారన్నారు. తర్వాత మాట మార్చి 31,000 కోట్లు చెప్పి బడ్జెట్ లో 26 వేలు కోట్లు చూపించి చివరికి 17 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని, అవి కూడా పూర్తి స్థాయిలో చేశారో లేదో కూడా అర్థం కావడం లేదన్నారు. బ్యాంకర్లతో మీటింగ్ పెట్టుకున్నప్పుడు 500 కోట్లు మాత్రమే రిలీజ్ చేసామని మంత్రి బట్టి విక్రమార్క చెప్పారని అన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను నట్టేట ముంచిందన్నారు. ప్రభుత్వానికి ఫోన్ ట్యాపింగ్ చేయడంలో ఉన్న శ్రద్ధ రుణమాఫీ చేయడంలో లేకపోవడం సిగ్గుచేటు

అన్నారు. వివిధ శాఖల అధికారుల పోస్టింగ్ ల విషయంలో అధికారులు మా మాట వినడం లేదని కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు చెబుతున్నారని పోస్టింగ్ ల విషయంలో మేము ఎలాంటి జోక్యం చేసుకోమని అధికారులకే పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులుగా ఓడిపోయిన వారికి చెక్కులు పంపిణీ అధికారం ఎవరిచ్చారని అధికారులు కూడా ప్రోటోకాల్ పాటించకుంటే గతంలో కోర్టుకు వెళ్లి అధికారులపై చర్యలకు ఆదేశాలు ఇప్పించామని వాటిని గుర్తుంచుకొని అధికారులు కూడా మెదలాలి అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు,బి ఆర్ ఎస్ అర్బన్ అధ్యక్షులు టంగుటూరు రాజకుమార్ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్ వైస్ చైర్మన్ మామిడి తిరుపతిరెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మనోహర్ మున్సిపల్ చైర్మన్ ఓడేటి రామస్వామి కౌన్సిలర్లు గాజుల భాస్కర్ పాతకాల రమేష్ జుగురు సదానందం దయ్యాల శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు బస్టాండులో సన్మానం చేసిన టీ జీ ఎస్ ఆర్టీసీ డిఎం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 5:** గురుపూజోత్సవం సందర్భంగా టి జి ఎస్ ఆర్ టి సి ఎండి ఆదేశాల మేరకు టీచర్స్ డే మెట్ పల్లి బస్టాండ్ లో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గురువారం మెట్ పల్లి డిఎం దేవరాజు సన్మానం చేశారు . ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ ప్రతిరోజు టి జి ఎస్ ఆర్ టి సి లో మెట్ పల్లి నుండి వివిధ ప్రాంతాలకు టీజిఎస్ ఆర్టిసి బస్సులో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రయాణించి నందుకు ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు . ఎస్ అఖిల జి సుధారాణి ఎన్ రాజు టి స్వప్న టి మంజుల బి వాణి అనే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం చేసినట్లు తెలిపారు . ఈ సన్మాన కార్యక్రమంలో దేవరాజు ఎస్ ఎం సురేష్ ట్రాఫిక్ గైడ్ రాజేశ్వర్ గౌడ్ సెక్యూరిటీ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీత గా ఎంపికైన టి.రమ కు ఘనంగా సన్మానం

**విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యం ప్రిన్సిపాల్ టి రమ**

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 05 :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న టి. రమ ను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీత గా ఎంపిక చేసారు . అదే విధంగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా విజీనా ను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమ అధ్యాపకులు విజినా ను ఉపాధ్యాయులు ,విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం మనల్ని జ్ఞానం వంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు.

## రామ్ రహీమ్‌కు ఆరుసార్లు పెరోల్ మంజూరు చేసిన మాజీ జైలు అధికారి.. బీజేపీ తొలి లిస్ట్‌లో అభ్యర్థి

**చండీగఢ్:** అత్యాచారం కేసులో దోషి, దేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ ఇప్పటికే పది సార్లు పెరోల్‌పై జైలు నుంచి బయటకు వచ్చాడు. ఆయనకు ఆరు సార్లు పెరోల్ ఇచ్చిన మాజీ జైలు అధికారికి బీజేపీ టికెట్ ఇచ్చింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థిగా తొలి జాబితాలో పేర్కొంది. దీంతో బీజేపీపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇద్దరు మహిళలపై అత్యాచారం కేసులో గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు 20 ఏళ్లు జైలు శిక్షను కోర్టు విధించింది. హర్యానాలోని రోహ్‌తక్ జిల్లాలోని సునారియా జైలులో ఆయన శిక్ష అనుభవిస్తున్నాడు. అయితే గుర్మీత్ రామ్ రహీమ్ నాలుగేళ్లలో పది సార్లు పెరోల్‌పై జైలు నుంచి బయటకు వచ్చాడు. లోక్‌సభ ఎన్నికల ముందు జనవరిలో 50 రోజులు పెరోల్‌పై విడుదలయ్యాడు. తాజాగా హర్యానా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆగస్ట్ నెలలో 21 రోజులు పెరోల్ పొందాడు. కాగా, గుర్మీత్ రామ్ రహీమ్‌కు ఆరు సార్లు పెరోల్ మంజూరు చేసిన జైలు అధికారి సునీల్ సంగ్వాన్ ఇటీవల ఆ పోస్ట్‌కు రాజీనామా చేశారు. అయితే 67 మంది అభ్యర్థులతో బీజేపీ విడుదల చేసిన తొలి జాబితాలో సునీల్ సంగ్వాన్ పేరును ఆ పార్టీ పేర్కొంది. దాద్రీ స్థానం అభ్యర్థిగా ప్రకటించింది. మరోవైపు 2019లో ఆ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన బీజేపీ మాజీ నేత సోమ్‌వీర్ సాంగ్వాన్ మళ్లీ అక్కడి నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. దీని కోసం కాంగ్రెస్ పార్టీలో ఆయన చేరనున్నట్లు తెలుస్తున్నది. అయితే గుర్మీత్‌కు చాలా సార్లు పెరోల్ మంజూరు చేయడం, ఆయనకు ఆరు సార్లు పెరోల్ ఇచ్చిన మాజీ జైలు అధికారికి బీజేపీ టికెట్ ఇవ్వడంపై కాంగ్రెస్ మండిపడింది.

## వికీపీడియాను మందలించిన ఢిల్లీ హైకోర్టు.. కారణమిదే..

ప్రముఖ సమాచార సంస్థ వికీపీడియాకు షాక్ తగిలింది. వార్తా సంస్థ ఏఎన్ఐ వికీపీడియాపై పరువు నష్టం కేసు వేసిన విషయంలో కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత న్యాయవ్యవస్థ ఆదేశాలను పాటించకపోతే, భారతదేశంలో తమ వ్యాపారాన్ని మూసివేయమని ప్రభుత్వాన్ని ఆదేశిస్తామని స్పష్టం చేసింది. మీకు భారతదేశం నచ్చకపోతే ఇక్కడ మీ కార్యాకలాపాలు మూసివేయాలని కోర్టు తెలిపింది. అయితే కోర్టు ఎందుకు ఈ వ్యాఖ్యలు చేసింది, ఏం జరిగిందనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రచారం సాధనం?

వికీపీడియా తన పేజీలో ANIని ప్రస్తుత ప్రభుత్వానికి 'ప్రచార సాధనం'గా పేర్కొన్న సమాచారాన్ని రాసిందని వార్తా సంస్థ తెలిపింది. ఈ క్రమంలో వార్తా సంస్థ ఏఎన్ఐ వికీపీడియాపై ఢిల్లీ కోర్టులో రూ.2 కోట్ల పరువునష్టం దావా వేసింది. వికీపీడియా తన ప్లాట్‌ఫారమ్‌లో సవరణలు చేసుకోవడానికి వ్యక్తులను అనుమతిస్తోందని ANI ఆరోపించింది. ANI పేజీలో వార్తా సంస్థకు బదులుగా ప్రభుత్వ ప్రచార సాధనంగా ఉందని వికీపీడియా ఆరోపణలు చేసింది. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన ఢిల్లీ హైకోర్టు గురువారం (సెప్టెంబర్ 5, 2024) వికీపీడియాకు ధిక్కార నోటీసు జారీ చేసింది. ఈ క్రమంలో న్యాయస్థానం ఆ సంస్థను హెచ్చరించింది. వికీపీడియా తన ప్లాట్‌ఫారమ్‌లోని వార్తా సంస్థ పేజీలలో అవమానకరమైన విషయాలను ప్రచురిస్తోందని %ూచీ×% ఆరోపించింది. ఈ విషయాన్ని ఆపివేయాలని, తొలగించాలని కోర్టును డిమాండ్ చేసింది.

స్పందించిన కోర్టు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నవీన్ చావ్లా ఈ కేసులో వికీపీడియా న్యాయవాది వాదనను తీవ్రంగా వ్యతిరేకించారు. ఎందుకంటే ఈ సంస్థ భారతదేశంలో స్థావరం కానందున కోర్టుకు హాజరు కావడానికి ఆయనకు సమయం పట్టింది. మౌఖిక వ్యాఖ్యలు చేస్తూ ఇకపై ఈ అంశాన్ని సహించేది లేదని కోర్టు తెలిపింది. అవసరమైతే దేశంలోనే మీ కార్యకలాపాలు మూసివేయాలని ప్రభుత్వాన్ని కోరతామని కోర్టు తెలిపింది. తదుపరి విచారణ సమయంలో కోర్టుకు హాజరు కావాలని వికీపీడియా అధీకృత ప్రతినిధిని కోర్టు కోరింది. ఈ క్రమంలో కేసు తదుపరి విచారణను అక్టోబర్ 25, 2024కు కోర్టు వాయిదా వేసింది. అంతకుముందు సమన్లు జారీ చేసిన తర్వాత వికీపీడియా ప్రతినిధి ఆగస్టు 20, 2024న కోర్టుకు హాజరయ్యారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రులను నిర్వహించుకోవాలి





మెట్ పల్లి డి.ఎస్ పి ఉమామహేశ్వరరావు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 05:** వినాయక నవరాత్రులలో మండపాల్లో డీజే ను పెట్టకూడదని గురువారం జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల నిర్వహణ కమిటీ సమావేశంలో మెట్ పల్లి పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అల్లర్లు జరగకుండా ప్రశాంతంగా భక్తి భావంతో నిర్వహించుకోవాలని డిఎస్పీ ఉమామహేశ్వరరావు అన్నారు. మండపాల ఏర్పాటు కొరకు తప్పనిసరిగా సంబంధిత శాఖల అనుమతి పొందాలని అన్నారు . వృద్ధులకు మహిళలకు విద్యార్థులకు ఆటంకం కలిగించే విధంగా శబ్ద కాలుష్యం లేకుండా నిర్వహించాలని అన్నారు . రాత్రి 10 గంటల వరకే స్పీకర్లు ఉపయోగించాలని లేని యెడల చర్యలు తీసుకుంటామని అన్నారు. మండపాల్లో కానీ చుట్టుపక్కల గాని ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు కనిపించినట్లు అయితే వెంటనే వందకు డయల్ చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయాలని డిఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపారు.. ఎవరి వద్దనైనా బలవంతంగా చందాలు వసూలు చేసినట్లు తెలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పి ఉమామహేశ్వర్ రావు తెలిపారు. సామాజిక మాధ్యమిక ప్రచారాలు లో వచ్చే పుకార్లను నమ్మవద్దని ఎలాంటి సందేహాలు ఉన్న స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి తెలుపాలని కోరారు. వినాయక నవరాత్రులు శాంతియుతంగా జరుపుకోవాలని డిఎస్పీ ఉమామహేశ్వరరావు కోరారు . వినాయక నిమజ్జనం రోజు మద్యపానం సేవించరాదని ఎలాంటి అల్లర్లు గొడవలకు పాల్పడ రాదని అన్నారు. మత కలహాలు జరగకుండా శాంతియుత వాతావరణం లో నిర్వహించుకోవాలని వినాయక మండపాల కమిటీ నిర్వహణ సమావేశంలో మెట్ పల్లి డిఎస్పీ ఉమామహేశ్వరరావు

సీఐ నిరంజన్ రెడ్డి ఎస్సై చిరంజీవి మండపాల కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి లోయలోపడిన వాహనం..

**నలుగురు ఆర్మీ సిబ్బంది మృతి**



సిక్కింలో రోడ్డు ప్రమాదం సంభవించింది. వాహనం అదుపుతప్పి 700 అడుగుల లోతున్న లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్మీ సిబ్బంది పశ్చిమ బెంగాల్‌లోని పెడాంగ్ నుంచి సిక్కింలోని పాక్యోంగ్ వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. వీరు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి సుమారు 700 నుంచి 800 అడుగుల లోతున్న లోయలో పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. మృతి చెందిన వారంతా పశ్చిమ బెంగాల్‌లోని బినాగురికి చెందిన ఎన్‌రోట్ మిషన్ కమాండ్ విభాగానికి చెందిన వారుగా భారత ఆర్మీ అధికారులు తెలిపారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన పంజాబ్

**విద్యుత్తుపై సబ్సిడీ ఎత్తివేత**

చండీఘడ్: ఉచితాలతో దివాళా తీసిన పంజాబ్ సర్కార్ ఇప్పుడు ఆదాయం పెంచే పనిలో పడింది. పంజాబ్ మంత్రి మండలి ఇవాళ రెండు కీలక నిర్ణయాలను తీసుకున్నది. పెట్రోల్, డీజిల్‌పై ధరలను పెంచింది. ఇక ఇంటి విద్యుత్తుపై ఉన్న సబ్సిడీని తాత్కాలికంగా ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. సీఎం భగవంత్‌మాన్ నేతృత్వంలో జరిగిన క్యాబినెట్ భేటీలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. పెట్రోల్ పై 61 పైసలు, డీజిల్‌పై 92 పైసల్ పెంచారు. దీని వల్ల రాష్ట్రానికి అదనంగా 1500 నుంచి 1700 కోట్ల ఆదాయం వచ్చే అవకా శాలు ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. తీవ్ర ఆర్థిక వత్తిడి లో ఉన్న పంజాబ్ సర్కార్.. ఆగస్టు నెలకు చెందిన జీతాలు, పెన్షన్‌ను రిలీజ్ చేయడంలో జాప్యం చేస్తున్నది. 7 కిలోవాట్ల వరకు విద్యుత్తును వినియోగించే ఇండ్లకు యూనిట్‌పై ఇచ్చే రూ.2.50 సబ్సిడీని ఎత్తివేస్తున్నట్లు పంజాబ్ సర్కారు తెలిపింది. ఈ స్కీమ్‌ను గత కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. అయితే డొమెస్టిక్ వినియోగదారులకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ఆర్థిక మంత్రి హర్పాల్ చీమా తెలిపారు. కొందరికి రెండు సబ్సిడీలు అందుతున్నాయని, వాటిని తగ్గించడం వల్ల రాష్ట్రానికి 392 కోట్లు ఆదా అవుతాయని తెలిపారు.

## పదేండ్లలో 32 రెట్లు పెరిగిన సౌరశక్తి సామర్థ్యం



తొలి అంతర్జాతీయ సోలార్ ఫెస్టివల్ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచమంతా ఈరోజు సూర్యుడి ప్రభావాన్ని మననం చేసుకుంటూ మెరుగైన భూమండలం కోసం ప్రతిఒక్కరినీ ఈరోజు ప్రేరేపిస్తుందని ప్రధాని ఆకాంక్షించారు. గత పదేండ్లలో దేశం గ్రీన్ ఎనర్జీలో ఎంతో పురోగతి సాధించిందని గుర్తుచేశారు. పదేండ్లలో దేశ సౌరశక్తి సామర్థ్యం 32 రెట్లు పెరిగిందని చెప్పారు. ఈ వేగం, విస్తృతితో భారత్ 2030 నాటికి 500 గిగావాట్ల నాన్ ఫాసిల్ సామర్థ్యాన్ని సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. వేదాల్లో నిక్షిప్తమైన మంత్రాల్లో అత్యంత ప్రముఖమైనవి సూర్యుడి గురించి ప్రస్తుతించినవి ఉన్నాయని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేసిన వీడియో సందేశంలో పేర్కొన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ మంత్రాన్ని పఠిస్తారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సంస్కృతులు సూర్యుడిని వారి వారి పద్ధతుల్లో గౌరవిస్తాయని చెప్పారు. పునరుత్పాదన ఇంధనలో ప్యారిస్ ఆశయాలను సాధించిన తొలి జీ20 దేశం భారత్ అని తెలిపారు. సౌర శక్తి రంగంలో తిరుగులేని వృద్ధితోనే ఇది సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. సౌరశక్తిని ప్రోత్సహించేందుకు తాము కొద్దినెలల కిందట ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తి బిల్ యోజనను ప్రారంభించామని తెలిపారు. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ. 75000 కోట్లు వెచ్చిస్తోందని చెప్పారు. ఈ పథకంలో భాగంగా కోటి మంది గృహస్థులు తమ ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెళ్లను అమర్చుకునేందుకు ఊతమిస్తామని తెలిపారు.

## లంచం ఇవ్వాలనుకున్నారు.. పోలీసులపై అభయ తల్లిదండ్రుల సంచలన ఆరోపణలు



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో గత నెలలో దారుణ హత్యాచారానికి గురైన జూనియర్ వైద్యురాలు అభ య తల్లిదండ్రులు పోలీసులపై సంచలన ఆరోపణలు చేశారు. తమ కుమార్తె మృతదేహాన్ని హడావిడిగా దహనం చేయాలని పోలీసులు అనుకున్నారని.. ఇందుకోసం తమకు లంచం ఇవ్వజూపారని వారు ఆరోపించారు. తద్వారా కేసును అణచి వేసేందుకు ప్రయత్నించారని అన్నారు. ఈ ఘటనకు నిరసన గా కోల్‌కతాలో రాత్రి జరిగిన ఆందోళనల్లో బాధితురాలి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం అభయ తండ్రి మాట్లాడుతూ.. "హత్యాచార కేసులో ప్రజలకు నిజాలు తెలియనివ్వకుండా పోలీసులు ప్రయత్నించారు. మృతదేహాన్ని చూసేందుకు కూడా మాకు అనుమతించలేదు. పోస్టుమార్టం అయ్యేంత వరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లోనే మమ్మల్ని ఉంచారు. మృతదేహాన్ని మాకు అప్పగిస్తున్న తరుణంలో ఓ సీనియర్ పోలీస్ అధికారి మాకు లంచం ఇవ్వజూపారు. దాన్ని మేం తిరస్కరించాం. ఇలా మొదటి నుంచి కేసు అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారు" అని అన్నారు.

**పోలీసుల నుంచి సీబీఐకి బదిలీ..**

హత్యాచార ఘటనపై తొలుత రాష్ట్ర పోలీసుల బృందం విచారణ చేపట్టింది. అప్పటికే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు మిన్నంటడం, పోలీసుల దర్యాప్తుపై అనుమానాలు రావడంతో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సీబీఐకి కేసును అప్పగిస్తూ కోల్‌కతా హైకోర్టు తీర్పు వెలువరించింది. ప్రస్తుతం ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు స్పీడప్ చేసింది. నిందితుడు సంజయ్ రాయ్‌కి ఇప్పటికే వివిధ పరీక్షలు నిర్వహించారు. అతనితోపాటు ఆర్‌జీ కర్ మెడికల్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌కి కూడా పాలీగ్రాఫ్ పరీక్ష జరిపారు.

**సుప్రీంను ఆశ్రయించిన సందీప్..**

కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ (%ూఖఅఱజూ +ష్ట్రశీంష్ట్ర%)ను సీబీఐ (%జదీ×%) సోమవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వైద్య కళాశాల, ఆసుపత్రిలో ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారనే అభియోగంపై ఆయనను సీబీఐ అరెస్టు చేసింది. ఘోష్ తన హయాంలో అవకవతవకలకు పాల్పడ్డారంటూ సీబీఐ ఇటీవల ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కోల్‌కతా హైకోర్టు ఆదేశాల మేరకు ఘోష్‌తో మూడు ప్రైవేటు సంస్థలపై కూడా సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అవినీతి కేసుకు సంబంధించి ఘోష్ నివాసంపై ఆగస్టు 25న సీబీఐ దాడులు జరిపి రోజంతా సోదాలు చేపట్టింది. ఆసుపత్రి సెమినార్ హాలులో ఆగస్టు 9న అత్యాచారం, హత్యకు గురైన ట్రయినీ డాక్టర్ కేసును సైతం సీబీఐ దర్యాప్తు చేస్తోంది. కాగా, ఘోష్ తన హయాంలో ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలపై మనీలాండరింగ్ కేసు కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా విచారణ జరుపుతోంది. ఘోష్‌పై ఆరోపణల నేపథ్యంలో ఆయన సభ్యత్వాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇటీవల రద్దు చేసింది. అయితే ఈ కేసులో తననూ కక్షిదారుగా చేర్చాలన్న తన అభ్యర్థనను హైకోర్టు కొట్టేయడాన్ని సందీప్ ఘోష్ సుప్రీంలో సవాల్ చేశాడు. ఈ పిటిషన్‌పై త్వరలో విచారణ జరగనుంది. కాగా.. బుధవారం ఘోష్‌ను కోర్టు ముందు హాజరుపరచడానికి తీసుకెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు అతడిపై దాడికి యత్నించారు.

## సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

**న్యూఢిల్లీ :** ఢిల్లీ మద్యం విధానంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌తోపాటు తన అరెస్ట్‌ను సవాల్ చేస్తూ.. దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. అందుకు సంబంధించిన తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఢిల్లీ సీఎం కేజీవాల్ దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. అనంతరం ఈ కేసులో తీర్పును మంగళవారానికి సుప్రీంకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బెయిల్‌తోపాటు తనను అరెస్ట్ చేయడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. తన తీర్పును సెప్టెంబర్ 10వ తేదీకి వాయిదా వేసింది. ఈ ఏడాది మర్చి 21వ తేదీన ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం తీహాడ్ జైలుకు ఆయన్ని తరలించింది. జూన్ 26న ఆయన్ని సీబీఐ అరెస్ట్ చేసింది. ఆ క్రమంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సుప్రీంకోర్టు సీఎం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com